జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
బుధవారం | 18 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 6



## బాధ్యతతో పని చేయండి చిరకాలం ప్రజల గుండెల్లో ఉంటారు ...మంత్రి తుమ్మల

- సత్తుపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దండి... మంత్రి తుమ్మల
- మంత్రిని కలిసిన మున్సిపాలిటీ పాలకవర్గం



2 లో...



## సత్తుపల్లి చరిత్రను తిరగ రాసిన....
# మట్టా బ్రాండ్

- 13 ఏళ్ల నిరీక్షణ ఫలితం... మునిసిపల్ చైర్ పర్సన్ పదవి
- నమ్మినవారికి అండగా మట్టా కుటుంబం
- మైనారిటీకి ఉన్నత స్థితి ఇచ్చి చరిత్ర కెక్కిన మట్టా కుటుంబం
- ఎన్ని ఆశలు చూపిన తలవంచని ధీరుడు దయానంద్

2 లో..








## కోర్టు ఆదేశానుసారమే భూదాన భూముల్లో పేదల ఇళ్లు

- న్యాయస్థానం ఆదేశాలను గౌరవించాలి
- పోలీసుల జోక్యం మానుకోవాలి
- ఇళ్లస్థలాలకు వెంటనే నీటి, విద్యుత్ వసతి కల్పించాలి
- జస్టిస్ బి.చంద్రకుమార్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** కోర్టు ఆదేశానుసారం భూదాన భూముల్లో పేదలు ఇళ్లస్థలాలను నిర్మించుకున్నారని, వారికి వెంటనే నీటి వసతి, కరెంట్ సౌకర్యం తక్షణమే కల్పించాలని మాజీ హైకోర్టు న్యాయమూర్తి బి.చంద్రకుమార్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 2014లో వెలుగుమట్ల భూదాన భూమిని

మిగతా 2 లో...

## వైరా 3 వార్డుకి మళ్ళీ ఎన్నికలు.?

- బొర్ర ఉమాదేవి రాజీనామాకి సిద్ధం.!
- ఆశించిన చైర్ పర్సన్ పదవి రాకపోవడంతో నిర్ణయం.!

**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో ఈనెల 11న జరిగిన పురపాలక ఎన్నికల్లో బొర్ర ఉమాదేవి పోటీ చేసి గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే ఆమె మొదటి నుండి చైర్ పర్సన్ పీఠాన్ని ఆశించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన చైర్పర్సన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి చెందిన 12 మంది కౌన్సిలర్లు, ఎమ్మె ల్యే మాలోతు రామదాసు నాయక్ తో పాటు ఒక ఇండిపెండెంట్ కౌన్సిలర్ మొత్తం 14 మంది ఆరో వార్డు కౌన్సిలర్ కాపా చంద్రకళకి చేతులెత్తి మద్దతు తెలిపారు. చెయ్యెత్తిన వారిలో ఉమాదేవి కూడా పార్టీ నిర్ణయానికి కట్టుబడి చెయ్యి ఎత్తటం విశేషం. నోడల్ అధికారి చంద్రకళను చైర్ పర్సన్ గా డిక్లేర్ చేశారు. ఆశించిన పదవి రాకపోవడంతో, ఉమాదేవి రాజీనామా చేయనున్నట్టు కాంగ్రెస్ పార్టీలో ఒక వర్గంలో వినికిడి. రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ ఉప చైర్మన్ బొర్రా రాజశేఖర్ సతీమణి అయిన ఉమాదేవికి సమీకరణలో భాగంగా పదవి దక్కకపోవడంతో, మూడో వార్డు



కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయనున్నట్టు తెలిసింది. బలమైన ప్రజాదారణ ఉన్న కుటుంబానికి చెందిన నాయకురాలిగా ఆమెకు పేరు ఉంది. గతంలో జడ్పిటిసిగా పనిచేసిన అనుభవం ఉంది. జడ్పిటిసి చేసిన ఆమె కౌన్సిలర్ గా ఉండటానికి ఇష్టపడటం లేదనే చర్చ జరుగుతుంది.

## ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్లను సీజ్

- జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు
- అక్రమ రవాణాకు అడ్డుకట్ట



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు ఇసుక తోలకాలు చేస్తే సీజ్ చెయ్యడంతో పాటు సంబంధిత లారీ యాజమాన్యం, ఏజెంట్లపై, డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున ఆంధ్ర నుండి సత్తుపల్లి ప్రాంతానికి అక్రమంగా తరలిస్తుండగా సత్తుపల్లి మండలం గంగారం సెంటర్ చెక్ పోస్ట్ వద్ద

మిగతా 2 లో...

## బాధ్యతతో పని చేయండి చిరకాలం ప్రజల గుండెల్లో ఉంటారు ... మంత్రి తుమ్మల

**సత్తుపల్లి ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి)** ఇటీవల సత్తుపల్లి మున్సిపాలిటీలో గెలుపొందిన మున్సిపల్ కౌన్సిలర్లు సోమవారం చైర్పర్సన్ మహమ్మద్ రెహానా బేగం,వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత,కౌన్సిలర్ అభ్యర్థులు ఎన్నుకొని ప్రమాణస్వీకారం కొనసాగించారు. మంగళవారం నూతన పాలకవర్గంతో పాటు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తమ స్వగృహమైన గండుగులపల్లిలో మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల అందర్నీ అభినందించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మీరు గెలిచేందుకు ప్రతి ఒక్కరు శాయశక్తుల శ్రమించారని, భవిష్యత్తులో కూడా గెలుపు ఇదే విధంగా ఉండాలని, మిమ్మల్ని ప్రజలు కోరి ఎన్నుకున్నందుకు,ప్రజలకు మంచి సౌకర్యాలు అందించి,సత్తుపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, పారిశుద్ధ్యం పై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. సత్తుపల్లిని సమస్యలు లేని సత్తుపల్లి గా తీర్చిదిద్దే బాధ్యత మీపై ఉందని ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, వార్డ్ కౌన్సిలర్లు, కమల్ పాషా,గాదె చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## కోర్టు ఆదేశానుసారమే భూదాన భూముల్లో పేదల ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి...)




పేదల ఇళ్లస్థలాల కోసం కేటాయించ బడింద ని, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఆ ఇళ్లస్థలాలకు కనీస వసతులు ఏర్పాటు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేయడం వారిని అక్కడ నుండి వెళ్లగొట్టేందుకు పోలీసుల ద్వారా బెదిరించే కార్యక్రమాలు చేయడం బాధాకరమని అన్నారు.భూదాన భూమిని కబ్జా చేసే ప్రయత్నంలో రాజకీయ నాయకులు ఉన్నట్లు ఆరోపించారు. అట్టి భూమి నుండి పేదలకు భయభ్రాంతులకు గురి చేసి వెళ్లగొడితే ఆ భూమిని కబ్జా చేసే అవకాశం ఉంటుందని అనుకోవడం అమాయకత్వమన్నారు. జిల్లా అధికారులు కోర్టు ఆదేశాలను అనుసరించి వెలుగుమట్ల భూదాన భూముల్లో ఇళ్లస్థలాలు ఏర్పాటు చేసుకున్న వారికి తక్షణమే సౌకర్యాలు కల్పించాలని కోరారు.రాజకీయ నాయకులు,ఉన్నతాధికారులు ఒత్తిడి మేరకు పోలీసులు ఒత్తిడి చేసి పేదలను వెళ్లగొట్టాలని చూస్తే వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని, వారే బాధ్యులవుతారని హెచ్చరించారు.విజ్ఞతతో రాజ్యాంగం ప్రకారం కోర్టు అదేశాలను అనుసరించి వెలుగుమట్ల పేదలకు న్యాయం చేయాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు.భూదాన భూములను అమ్మే హక్కు, కొనే హక్కు ఎవరికీ లేవని స్పష్టం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బడా రాజకీయ నాయకులు, కొంతమంది అధికారులు వెలుగుమట్ల భూములను ఆక్రమిస్తే న్యాయస్థానం ముందు నిలబడక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో భారత, చైనా మిత్రమండలి ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ డాక్టర్ మోహన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది లక్ష్మీనారాయణ, తెలంగాణ ఓపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి డి.విజయేందర్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు భద్రు నాయక్, బిసి, ఎస్ సి, ఎస్ టి జెఏసి నాయకులు రాంబాబు,యర్రా బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్లను సీజ్

(మొదటి పేజీ తరువాయి...)

ఇసుక టిప్పర్, ట్రాక్టర్ ను సత్తుపల్లి పోలీసులు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు.ఆంధ్రప్రదేశ్ కంచికచర్ల మండలం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న AP39wG5777, AP39WF1888 నంబర్ గల రెండు లారీలను ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామ శివారులో స్థానిక తల్లాడ ఎస్ఐ కు వచ్చిన సమాచారం మేరకు రెండు ఇసుక టిప్పర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. అదేవిదంగా ఈరోజు తెల్లవారుజామున లారీ నెంబర్ ఏపీ 39 డబ్ల్యూపి 2998 గల ఇసుక టిప్పర్ ఆంధ్రప్రదేశ్ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వేంసూరు మండలంలో వెంకటాపురం గ్రామంలోకి ప్రవేశించగా సత్తుపల్లి బ్రేక్ ఇన్స్పెక్టర్, స్థానిక పోలీసులు లారీని ఆపి వేంసూరు పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మల్కాపురం నుండి అక్రమంగా తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ ను బాణాపురం గ్రామం దగ్గర పట్టుకొని ముదిగొండ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.





## సత్తుపల్లి చరిత్రను తిరగ రాసిన....

# మట్టా బ్రాండ్

- 13 ఏళ్ల నిరీక్షణ ఫలితం... మునిసిపల్ చైర్ పర్సన్ పదవి
- నమ్మినవారికి అండగా మట్టా కుటుంబం
- మైనారిటీకి ఉన్నత స్థితి ఇచ్చి చరిత్ర కెక్కిన మట్టా కుటుంబం
- ఎన్ని ఆశలు చూపిన తలవంచని ధీరుడు దయానంద్







**సత్తుపల్లి ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి):** నేటి ఆధునిక సమాజంలో ప్రతి మానవుడు ఏదో ఒక వీక్ పాయింట్ కు తల వంచుతాడు. అక్కడో, ఎక్కడో కాకపోయినా డబ్బు విషయంలో కచ్చితంగా స్వార్థం చూపించే రోజులలో నిస్వార్థంగా, కల్మషం లేకుండా,నమ్మిన వారికి లైఫ్ ఇవ్వాలి,అన్యాయాలు అబద్ధాలు, దోపిడీలు నా దరికి చేరకూడదు అనే నినాదంతో సత్తుపల్లి చరిత్ర తిరగరాసిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్. స్థానిక మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిచిన తరువాత ఎన్నో ఆఫర్లు వచ్చినా,వాటికి తలవంచకుండా,తను నమ్మిన వారికి ఉన్నత పదవి ఇవ్వాలనే తపన మాత్రమే తనలో ఉండి,అదే మాటను,అదే ఆలోచనను, అదే ధోరణిలో మహమ్మద్ కమల్ పాషా వారి సతీమణి మహమ్మద్ రెహనా బేగం 20 వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా గెలుపొందినారు. సత్తుపల్లి మున్సిపాలిటీ ఆన్ రిజర్వ్ మహిళ కావటంతో ఆమెకే మున్సిపల్ చైర్పర్సన్ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. బయటనుంచి మంచి,మంచి ఆఫర్లు వచ్చినా,నాకు వద్దు అని మైనారిటీ మహిళలకు ఉన్నత పదవి ఇచ్చి సత్తుపల్లి చరిత్రను తిరగరాశారు. మహమ్మద్ కమల్ పాషా గత 13 సంవత్సరాల నుంచి నన్ను అంటిపెట్టుకొని,నాతో ఉంటూ ప్రతి కార్యక్రమంలో నాకు తోడుగా ఉంటూ, పార్టీతో సంబంధం లేకుండా మట్టా నాకు ఉంటే చాలు అనే విషయంలో మట్టా ను వదులుకోకుండా,ఉండబట్టే ఈరోజు మున్సిపల్ చైర్ పర్సన్ పదవి వారి దాసోహం అయ్యింది. నిజాయితీకి పట్టం కట్టినట్లుగా ,కష్టపడ్డ వారికి పదవులు వాటి అంతట అవే వస్తాయని, కష్టపడే వారిని కచ్చితంగా పార్టీ గుర్తిస్తుందని వివరించారు. ఎన్నో సంవత్సరాల బంధం, నమ్ముకున్న బంధానికి, విలువలు కాపాడే విధంగా పదవి రావడం సత్తుపల్లి మున్సిపాలిటీలో మైనారిటీలో తొలి మహిళగా రికార్డు బద్దలు కొట్టారు. డబ్బులు ఆశిస్తే కోట్లలో వస్తాయి,కానీ ఆశించకుండా నీతి, నిజాయితీగా పదవి ఇవ్వటం పట్ల సత్తుపల్లి ప్రజలు నిజాయితీకి అద్దం పట్టినారని ఆ నోట,ఈ నోట మారుమొగుతుంది. ఏది ఏమైనా ఇంత నిజాయితీగా ఈ రోజుల్లో ఉండటం చాలా అరుదు. ప్రతి సంవత్సరం కమల్ పాషా నిరుపేదలకు అన్నదానం చేస్తూ, నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ,కచ్చితంగా మట్టా కుటుంబం సమక్షంలోనే పంచేవారు. మీ వెంటే నేను అనే నినాదంతోటి ఈరోజు మహమ్మద్ కమల్ భాష కుటుంబం ఆనందోత్సవాలతో పట్టణానికే ఆదర్శంగా నిలిచిపోయారు. ప్రస్తుతం రాజకీయాల్లో నీతి నిజాయితీగా ఉన్నందుకు, సమాజంలోని యువకులు ఆయనను ఆదర్శంగా తీసుకొని నిబద్ధత నిజాయితీతో, పలువురికి ఆదర్శంగా, సమాజానికి అభివృద్ధికి దోహద పడేలా, అలాంటి వ్యక్తిని మార్గదర్శకంగా తీసుకోవచ్చు.



# నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు

- సమస్యల పరిష్కారంలో మున్సిపల్ పాలకవర్గం ముందుండాలి
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు చేరవేయండి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు రాష్ట్ర రాజకీయాల్లో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని ఖమ్మం అంటేనే కాంగ్రెస్ అడ్డా అనే నానుడిని మరోసారి నిరూపించి మున్సిపల్ ఎన్నికల్లో భారీ విజయం అందించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని అలాగే నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు వార్డు కౌన్సిలర్లకు అభినందనలు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వర రావు లు అన్నారు.మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి సమస్యను తెలుసు కోవాలి సమస్యలకు పరిష్కారంలో ముందుండాలన్నారు. రాజకీయాల కతీతంగా ప్రతీ ఒక్కరి సమస్య విని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ విజయం నిఖార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అంకితం అని అన్నారు. ఈ విజయం ఏ ఒక్కరిదీ కాదు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తది అని పేర్కొ న్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు ప్రజల నమ్మకాన్ని వొమ్ము చేయకుండా పని చేయాలని సూచించారు. ఇది ఏ ఒక్కరి విజయం కాదు. ఇది అందరి సమష్టి విజయం అని అన్నారు. నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ...కౌన్సిలర్ లు గా సేవ చేయడం గొప్పగా అవకాశంగా భావించాలని, మీ వార్డు లో చేసే అభివృద్ధి కలకాలం గుర్తుండి పోవాలన్నారు. మనం గెలిచింది ఈ ప్రాంతాన్ని బాగు చేయడం కోసం, కాలనీలను అభివృద్ధి చేసి ప్రజల ఆశీర్వాదం పొందడం కోసం అన్నది ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు చేరవేయాల్సిన భాధ్యత మున్సిపల్ కౌన్సలర్ గా ఎన్నికైన ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.అదేవిధంగా ముమ్మందు జరగబోయే ఎం పీ టి సి, జెడ్ పి టి సి ఎన్నికలు త్వరలో వస్తాయని అందుకు జిల్లా కాంగ్రెస్ నాయకులు, బ్లాక్,మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు,గ్రామ ముఖ్య నాయకులు సన్నద్ధం కావాలని తద్వారా కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరుస్తూ అన్ని స్థానాలను కైవసం చేసుకోవాలని పత్రికా ముఖంగా కోరనైనది.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్క శేఖర్ గౌడ్, నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు , నగర కాంగ్రెస్ నాయకులు కోసూరి ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అశ్రీ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్షల సామాగ్రి పంపిణీ





**కల్లూరు ఫిబ్రవరి 17: ప్రజా జ్యోతి:**కల్లూరు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యను అభ్యసిస్తున్న 71 మంది విద్యార్థులకు ఖమ్మం పట్టణానికి చెందిన అశ్రీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పరీక్షల సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని అశ్రీ స్వచ్ఛంద సేవ సభ్యులు ఆశిస్తూ విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించాలని పరీక్షలకు కావాల్సిన సామాగ్రి రైటింగ్ ఫ్లాట్స్, పెన్స్, పెన్సిల్స్, ఎరైజర్స్, అందించడం జరిగినది. విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు అశ్రీ సేవా సంస్థ సభ్యులు ప్రపూర్ణ శేషారెడ్డి కుమారుడు కిషోర్ రెడ్డికి పాఠశాల తరపున ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను మత సామరస్యంతో జరుపుకోవాలి సిఐ శ్రీహరి



**సత్తుపల్లి ఫిబ్రవరి17(ప్రజా జ్యోతి ):**రంజాన్ పండుగను, ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో,మత సామరస్యంతో జరుపుకోవాలని సత్తుపల్లి సి ఐ శ్రీ హరి శాంతి కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు.రంజాన్, ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాల సందర్భంగా కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో మత సామరస్యాన్ని కాపాడటానికి పోలీసు స్టేషన్ ఆవరణలో శాంతి కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు.పండుగ వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రార్థనల సమయంలో,శివాజీ జయంతి ఉత్సవాలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు సహకరించాలని, కమిటీ సభ్యులను, మత పెద్దలను కోరారు. శాంతి నెలకొల్పే విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైతే శాంతిభద్రతలు సక్రమంగా ఉంటాయో, అభివృద్ధి పథంలో ముందుంటామన్నారు. పండుగ వేడుకలు ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.

## సత్తుపల్లి డిపో నీలాద్రి ఆదాయం రూ.. 8,44,428

- డి ఎం గురిజాల లక్ష్మీనారాయణ



**సత్తుపల్లి ఫిబ్రవరి17(ప్రజా జ్యోతి ):**మహాశివరాత్రి సందర్భంగా సత్తుపల్లి డిపో నుండి నీలాద్రి 26 బస్సులు నడపగా రూ..8,44,428 లక్షల రూపాయలు ఆదాయం వచ్చినట్లు డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ తెలిపారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా 15వ తేదీ తెల్లవారుజామున 04:00 గంటల నుండి 16వ తేదీ ఉదయం ఆరు గంటల వరకు బస్సులు ప్రయాణికుల సౌకర్యార్థం నడిపినట్లు ఆయన వివరించారు. తద్వారా ఈ పీకే 92.66, ఓ ఆర్ 142 వచ్చినట్లు ఆయన తెలిపారు. 9113 కిలో మీటర్లు ఆపరేట్ చేసినట్లు ఆయన వివరించారు. గత సంవత్సరం తో పోలిస్తే 26000 అదనంగా ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. మొత్తం ప్రయాణికులు 23,422 మంది ప్రయాణించగా వారిలో 14127 మంది మహాలక్ష్మి స్కీం ద్వారా ప్రయాణించిన మహిళలు ఉన్నట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే 500 మంది ప్రయాణికులు అదనంగా తమ బస్సులలో ప్రయాణించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఆర్టీసీ బస్సులను ఆదరించిన ప్రయాణికులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి పాల్గొన్నారు.

## యాప్ బుకింగ్ తో తొలిగిన ఇబ్బందులు

- డివిజన్ కు 13.74 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ
- కూసుమంచి సహాయ సంచాలకులు యం. సతీష్.



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి:**యూరియా పంపిణీలో ప్రభుత్వం చేపట్టిన యాప్ బుకింగ్ తో రైతులకు ఇబ్బందులు తొలిగాయని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం.సతీష్ పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని నాచేపల్లి, బోదులబండ, రాజేశ్వరపురం, మోటాపురం గ్రామాలలోని ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, పెర్టిలైజర్స్ దుకాణాలకు ఆకస్మికంగా తనీఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. యూరియా స్టాక్ ను తనీఖీ చేశారు. స్థానికంగా ఉన్న రైతులతో మాట్లాడారు...యాప్ బుకింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు...పాలేరు డివిజన్ లో 68 వేల ఎకరాల వరి. 18 వేల ఎకరాలు మొక్కజోన్న సాగులో ఉన్నట్లు తెలిపారు. ఈ రైతాంగం కు రబీ సీజన్ లో 14,685 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా...ఇప్పటి వరకు 13.74 వేల మెట్రిక్ టన్నుల యూరియా ను రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. యూరియా పంపిణీ నిరంతరం ప్రక్రియ అన్నారు. రైతులు ఆందోళన చెందనవసరం లేదన్నారు. మరో 1600 మెట్రిక్ టన్నుల యూరియా డివిజన్ వస్తే ఈ సీజన్ కు సరిపోతుందని అన్నారు. ప్రతీ సోసైటీ కి 440 బ్యాగులు అందిస్తున్నట్లు తెలిపారు. యాప్ బుకింగ్ లో ఇబ్బందులు లేకుండా ఏఈవో లు క్లస్టర్ వద్ద సిద్ధంగా ఉంటారని తెలిపారు. అదే విధంగా దుకాణాల వద్ద వాలంటీర్ల ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూరియా కోసం దుకాణాల వద్ద క్యూలో నిలబడకుండా...ఇంటి వద్దనే ఉండి ఫోన్లో బుక్ చేసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవోలు, సొసైటీ సీఈవోలు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ కి వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వానం



**సత్తుపల్లి ఫిబ్రవరి17(ప్రజా జ్యోతి ):**పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో గల 7వ నంబర్ రోడ్ లో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 21వ తేదీన శనివారం నుండి 26వ తేదీ వరకు నిర్వహించి,ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేయుచున్నట్లు ఆలయ కమిటీ నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇటీవల ఎన్నికైన మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ఎన్నికైన మహమ్మద్ కమల్ పాషా సతీమణి రెహానా బేగం వారి స్వగ్రాహానికి వెళ్లి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమెకు బొకే, శాలువాలతో ఘనంగా సత్కరించారు. మా ఆహ్వానానికి కచ్చితంగా రావాలని,ప్రత్యేక పూజలు జరిపించుకోవాలని విన్నవించారు. ఆహ్వానించిన వారిలో ఆలయ నిర్వహకులు ద్రోణ రాజు మల్లికార్జునశర్మ, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ ఉదయ్ కుమార్, ఆచార్యులు గాదే నాగు, రాగాల రమేష్ రెడ్డి ఉన్నారు.

## సన్న వడ్లకు సంబంధించి 64 వేల మంది రైతులకు బోనస్ చెల్లింపు

- **జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**ఖరీఫ్ 2025-26 సీజన్ కు సంబంధించి సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ రైతుల ఖాతాలో జమచేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్య కొనుగోలులో మద్దతు ధర తో పాటు సన్న వడ్లకు క్వింటాలు కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నట్లు ఆయన అన్నారు.జిల్లాలో 2025-26 ఖరీఫ్ సీజన్ కు గాను 64 వేల 93 మంది రైతులకు 175 కోట్ల 69 లక్షల రూపాయలు సన్న వడ్లకు బోనస్ క్రింద ఖాతాల్లో జమచేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామాలు గా తీర్చిదిద్దాలి

- **స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్**



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :**ప్లాస్టిక్ రహిత గ్రామాలు గా తీర్చిదిద్దాలని స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశే ఖర్ సూచించారు. మండలం లోని ఆరెగూడెం ఉన్నత పాఠశాల లో మంగళవారం వేస్ట్ టూ హెల్త్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ను నిర్వహించారు. పలు పాఠశాలకు చెందిన విద్యార్థులు వ్యర్ధాలతో తయారు చేసిన వస్తువులను ప్రదర్శించారు. ప్లాస్టిక్ డబ్బాలను అనేక డేకరేట్ వస్తువులు గాను ఆలంకరణ వస్తువులుగా డస్ట్బిన్లు గా. పెన్స్టాండ్ లుగా తయారు చేసి ప్రదర్శించారు. గాజు సీసాలను తిరిగి అలంకరణ వస్తువులుగా ప్రదర్శించారు. ఎలక్ట్రానిక్ వస్తువులు ఉపయోగించి ఉపయోగపడే విధంగా పరికరాలు గా తయారు చేసి అబ్బురపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ప్లాస్టిక్ వస్తువులను ఎలా తిరిగి ఉపయోగించవ చ్చునో విద్యార్థులు చేసి చూపించారని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తయారు చేయటంతో మీ వంతు పాత్ర ను "పోషించాలని విద్యార్థులకు సూ చించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, ఎన్టీసీ జిల్లా కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవేశ్వరావు, వెంకన్న, నాగుల్మీరా, తారా బేగం అన్నమ్మ, చంద్రకళ పాల్గొన్నారు.

## మధిర డిగ్రీ కాలేజీలో కెరియర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు




**మధిర ప్రజా జ్యోతి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందు కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం రాబోయే పోటీ పరీక్షలకు సంబంధించిన ప్రత్యేక మోటివేషన్ తరగతి నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ ప్రభాకర్ ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన డిగ్రీ స్థాయి విద్యార్థులకు పోటీ పరీక్షల ప్రాముఖ్యతను వివరిస్తూ, లక్ష్య నిర్దేశం, సమయపాలన, క్రమశిక్షణ మరియు పట్టుదల ఎంత ముఖ్యమో వివరించారు. పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలి, దినచర్య ఎలా రూపొందించుకోవాలి, పాఠ్యాంశాలపై పట్టు సాధించడానికి ఏ విధానాలు అనుసరించాలి వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకత్వం ఇచ్చారు.అదేవిధంగా విజయానికి క్రమశిక్షణే మూలమని, ప్రతి రోజు నిర్దిష్ట సమయాన్ని చదువుకు కేటాయించి, స్వీయ విశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి కేంద్రీకరించి, నిరంతర సాధనతో మాత్రమే విజయాన్ని అందుకోవచ్చని ప్రోత్సహించారు.కార్యక్రమానంతరం ఎంఈఓ గారిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జి అరుణ, అధ్యాపకులు డా. ఎస్. ఇందిర, డా.పి. సుజాత, డా.కే రామకృష్ణ, డా. వి నాగరాజు, కే. వెంకటేష్, షేక్ ఇమ్రాన్, ఎస్ జ్యోతి, ఎం. హారిక, పి. మాధురి, పి శ్రీనివాస్ మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి చదివేలా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బోధన ప్రక్రియలు నిర్వహించాలి

- **అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మంగళవారం ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలలోని మండల విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఒక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.దీనికి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్యజైని అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదివేలా ప్రతి టీచర్ బాధ్యత వహిస్తూ బోధన అభ్యసన ప్రక్రియలను నిర్వహించాలని కోరారు.అదేవిధంగా వారి వారి పాఠశాలల్లో జరుగుతున్న ఎఫ్రీ చైల్డ్ రైట్స్ అనే కార్యక్రమం ప్రగతిని సమీక్షించారు. అదేవిధంగా ఫౌండేషనల్ లీటరసీ మరియు న్యూమరసికి సంబంధించి మరియు ఎఫ్ ఎల్ ఎన్ శాంపిల్ స్టడీ కు సంబంధించి మరియు ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ కు సంబంధించిన టువంటి పలు కీలక సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, ఏడు మండలాల విద్యాశాఖ అధికారులు మరియు ఏడు మండలాలకు సంబంధించిన ప్రాథమిక పాఠశాలల హెచ్ ఎం లు పాల్గొన్నారు

## మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత

- **వైస్ చైర్ పర్సన్ కోన ధని కుమార్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**





**మధిర ప్రజా జ్యోతి:** మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన సామినేని సుజాత ని ఇల్లందులపాడు తన స్వగృహము నందు మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మధిర పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణా గుప్తా మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చావా వేణుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది .ఈ సందర్భంగా అధ్యక్షులు మిర్యాల వెంకటరమణా గుప్తా శూరూం శెట్టి కిషోర్లు మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్యతరగతి కార్మిక కర్షకులకు ఉపయోగకరమైన సంక్షేమ పథకాలను అందించడం ద్వారానే మధిర ప్రజల ఆభిమానాన్ని చోరకొనడం జరిగిందని సంక్షేమ పథకాల వలన ఈరోజు మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు 21 మంది గెలిచారని స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క యొక్క ప్రత్యేక చొరవ అభివృద్ధి నినాదం రాజకీయాలకతీతంగా అభివృద్ధి అనేటువంటి స్లోగన్ మధిర ప్రజలు విశ్వసించారని అందుకే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఈ విజయంతో మధిర అభివృద్ధికి తొలిమెట్టు అని కొనియాడారు .అదేవిధంగా మధిర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోన ధని కుమార్ మధిరలో తన స్వగృహము నందు ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు .ఈ కార్యక్రమంలో దెందుకూరు సొసైటీ చైర్మన్ కోటా వెంకటకృష్ణ మాజీ శివాలయం చైర్మన్ పాటి బండ్ల సత్యంబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు నిడమానూరు వంశీకృష్ణ మధిర మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణ రెడ్డి మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాలిక సురేష్ బుచ్చిరెడ్డిపాలెం సర్పంచ్ సంపసాల రామకృష్ణ సూర్యదేవర కోటేశ్వరావు ఆవుల కిరణ్ కుమార్ ఫతేపురపు సంగయ్య రామారావు బోడెపుడి గోపీనాథ్ కోట డేవిడ్ రావిరాల సత్యనారాయణ నన్నెబోయిన గంగరాజు రాయల అంజని ప్రసాద్ మైలవరపు చక్రి సాకే దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## చలో సెక్రెటరీయట్ పోస్టర్ విడుదల

- **ఖమ్మం రీజియన్ జేఏసీ నాయకులు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన డిమాండ్స్ ను పరిష్కరించాలని ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ వాల్ పోస్టర్ను విడుదల చేసిన ఖమ్మం రీజియన్ జేఏసీ నాయకుల డిమాండ్ ఆర్టీసీని ప్రభుత్వంలో వీలనం చేయాలి. ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరించాలి.2017 పే స్కేల్ ఏరియాస్ ను వెంటనే చెల్లించాలి. 2021 పే స్కేల్ను అమలుపరచాలి.ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి ఆర్టీసీకి అప్పజెప్పాలి.6. ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి7 మహిళల పైన వేధింపులు ఆపాలి మహిళలకు ఆరు గంటల నుంచి తొమ్మిది గంటల్లో కొద్దిగా డ్యూటీలు వేయాలి 8 ఆర్టీసీలో డి ఎం ఆఫీస్ ఆర్ఎం ఆఫీస్ ఏవో ఆఫీస్ ఖాళీలను భర్తీ చేయాలిరిటర్మెంట్ అయినా ఉద్యోగులకే సెటిల్మెంట్ చేయాలి. రావలసిన బకాయిలు చెల్లించాలి.ఆర్టీసీలో కార్మిక సంఘాలను అనుమతించాలి గుర్తింపు ఎన్నికలు జరపాలి అయ్యర్ పెన్షన్ అప్లై చేసుకున్న కార్మికులకి డిమాండ్ నోటీసు రాని వారి అందరికీ డిమాండ్ నోట్స్ ఇప్పించాలి బెడ్ విన్నర్ స్కీమ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలిఉద్యోగస్తులకు ఉద్యోగభద్రత కల్పించాలి. తదితర డిమాండ్లతో ఈ నెల 24వ తారీఖు న ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ ముట్టడిని కార్యక్రమంలో పిలుపునివ్వడం జరిగింది ఈ పిలుపులో భాగంగా మంగళవారం ఉదయం ఖమ్మం రీజియన్ ఖమ్మం డిపో జేఏసీ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ వాల్పోస్టర్ను విడుదల చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమం ఉద్దేశించి ఖమ్మం రీజియన్ జేఏసీ కన్వీనర్ పిల్లి. రమేష్ కో కన్వీనర్ ఎల్ ఆర్ కే రావు, ఖమ్మం డిపో నాయకులు బి బుచ్చిబాబు ఖమ్మం డిపో నాయకులు పెద్దపాక వెంకటేశ్వర్లు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు .కార్యక్రమం విజయవంతం చేయాలని విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాము జై ఆర్టీసీ జై జై ఆర్టీసీ జై జేఏసీ.

## మదర్ సేవ ట్రస్టు ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

- **మందడి ఇజ్రాయిల్**



**తిరుమలాయపాలెం 17 ఫిబ్రవరి ప్రజా జ్యోతి:**ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లి గ్రామంలో మంగళవారం మదర్ సేవ ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేద ప్రజలు, వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు మందడి ఇజ్రాయిల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ, నిరుపేద వృద్ధులు మరియు పేద ప్రజలకు నిరంతరం సేవలు చేయాలనే లక్ష్యంతో మదర్ సేవ ట్రస్టును స్థాపించామని తెలిపారు. చలికాలంలో కప్పుకునేందుకు దుప్పట్లు కూడా లేక అనేక మంది వృద్ధు లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని ట్రస్టు తరఫున దుప్పట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా అవసరమైన వారికి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మదర్ సేవ ట్రస్టు అధ్యక్షులు గండమల్ల యేసయ్య, గ్రామపంచాయతీ సర్పంచ్ భర్త అరేంపుల రాములు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలేటి రంగయ్య, గ్రామపంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.గ్రామస్తులు మదర్ సేవ ట్రస్టు చేస్తున్న సేవలను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరారు.

# చిన్న పత్రికలపై సర్కారు వివక్షకు నిరసనగా కదం తొక్కిన కలం కార్మికులు

- సమాచార భవన్ భవన్ వద్ద జర్నలిస్టుల ఆందోళన






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న, మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వకుండా,ఎంప్యానల్‌మెంట్ చేయకుండా వివక్ష చూపుతున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళ వారం ఆయా పత్రికల జర్నలిస్టులు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్) ఎదుట ఆందోళన చేపట్టారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన "ఛలో సమాచార భవన్" పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిన్న, మధ్య తరహా పత్రికల నిర్వహకులు, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్లిన జర్నలిస్టులు దాదాపు రెండు గంటల పాటు కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు.తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని,ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు.జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్, కె. పాండురంగా రావు, పద్మనాభరావు, యర్రమిల్లి రామారావు, హైదరాబాద్ జిల్లా నాయకులు వి.రవికుమార్,శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సంతోష్,మేడ్చల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మల్లేశం, గడ్డమీది అశోక్, నాయకులు డప్పు రామ స్వామి, శ ంకర్, శివకుమార్సంజీవ్ కుమార్,మంజులారెడ్డి,సౌభాగ్యవతి,సుష్మిత, శివపార్వతి, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్,నిజామాబాద్ జిల్లా నేతలు కుంచెం శ్రీనివాస్, పానుగంటి శ్రీనివాస్, యార్వ నరేష్, మహాదేవ్ ప్రసాద్ రాజు, నల్గొండ జిల్లా నాయకులు వెలుతురు యాదయ్య, జీడిమట్ల రవీందర్,నాగయ్య, పరమేష్,లింగస్వామి, ఖమ్మం జిల్లా నాయకులు అర్వపల్లి నగేష్,వెలుగోటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ జగన్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- బి ఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న
- మాజీ సర్పంచ్ కొండ బాల వెంకటేశ్వర్లు

**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వరాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న కొండబాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిపోసి, కోట్లాది మంది ఆకాంక్షలకు స్వరూపం కల్పించిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ముందుకు నడిపి, తెలంగాణను సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. స్వరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని చెప్పారు. సాగునీటి రంగంలో కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టులతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన దూరదృష్టి గల నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిలో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బి బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న తిరుమలాయపాలెం మాజీ సర్పంచ్ కొండపాల వెంకటేశ్వర్లు కొమ్ము వీరబాబు గొలుసు ఉపేందర్ మద్దినేని లింగయ్య మద్దినేని వెంకటయ్య చలపతిరావు కొలిచలం శ్రీనివాసరావు ఆలేటి రమేష్ విశ్వం కొమ్ముకోటయ్య చుంచు వెంకటేశ్వర్లు పోలే పొంగు బక్కయ్య నేలమర్రి బాబు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యశాఖ లక్ష్యాలు సాధించాలి

- డిప్యూటీ డి ఎమ్ & హెచ్ ఓ డాక్టర్ వేణు మాధవరావు
- దెందుకూరు పిహెచ్ సీ, బస్తీ దవఖానా తనిఖీ





**మధిరప్రజా జ్యోతి:** మంగళవారం ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు డిప్యూటీ డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ వేణు మాధవరావు మండల పరిధిలోని పీహెచ్ సీ దెందుకూరు, మడుపల్లి బస్తీ దవఖానను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు పట్టిక, ఔషదనిలయగది (డ్రగ్ స్టోర్ )పరిశీలించి సిబ్బంది విధినిర్వహణ పీహెచ్ సీ వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్ ను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం మందులు నిల్వ చేయుగదిని అందలి మందులు స్టాక్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదే పీహెచ్ సీ లో హాస్పటల్ కానుపుల టార్గెట్ పూర్తి చెయ్యాలి అని అసంక్రమిక వ్యాధులు ని వారణ రికార్డులు టార్గెట్ లు సాధించాలని పలు చూసినలు చేసారు. అనంతరం మధిర మున్సిపాలిటీ పరిధిలో నడుస్తున్నటువంటి మడుపల్లి బస్తీ దవఖానా పని తీరు సిబ్బంది హాజరుపట్టిక అందుతున్న ఆరోగ్య సేవలు గురించి డాక్టర్ పృథ్విని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చెరుకూరి దివ్యశృతి ఫార్మాసిస్ట్ పద్మజ ఎమ్ ఎల్ హెచ్ పి వెంకటలక్ష్మి ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసరావు వివిధ పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న పత్రికలకూ అక్రెడిటేషన్లు ఇవ్వాలి

- మంత్రి పొంగులేటిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర సమాచార, పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. మంగళవారం ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులు సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.మామిడి సోమయ్య మంత్రితో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో గత పదేండ్లు చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగిందని,ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంలో న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మీడియా సంస్థలకు ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తున్నారని, ఎంపానల్ కాని ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అమిగతా పత్రికలకు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇవ్వడం లేదని, ఎంపానల్మెంట్ అనేది కేవలం ప్రభుత్వ అడ్వర్టయిజ్మెంట్లకే అని ఆయన మంత్రికి వివరించారు.ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయాలని,అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలన్నారు. మంత్రిని కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, నాయకులు హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో-కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్,బ్రహ్మం,సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్ తదితరులున్నారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ సీజ్ డ్రైవర్ పై కేసు నమోదు



**కల్లూరు ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :** అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసి డ్రైవర్ పై కేసు నమోదు చేశారు. కల్లూరు పోలీసులు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా నుండి తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా కల్లూరు మున్సిపాలిటీలో ట్రాక్టర్ తో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందన్నట్లు నమ్మదగిన సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు మంగళవారం కల్లూరు ఎస్సై డి. హరిత ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఏపీ-39-టి క్యూ-1375 అను నెంబర్ గల ట్రాక్టర్ మరియు ఏపీ- 39- విఎఫ్-8206 అను నెంబర్ గల ఇసుకతో సహా ట్రక్కు ట్రాలీను పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్కు తరలించగా ట్రాక్టర్ డ్రైవర్ ఉన్న బత్తుల జమలయ్య గంపలగూడెం మండలం అమ్మిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతడి పై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి టాక్టర్ సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతుందని కల్లూరు ఎస్సై వెల్లడించారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇంటి పన్ను వసూళ్లు కార్యదర్శులు వేగవంతం చేయాలి

- ఎం పి ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్






**కారేపల్లి, ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి:**సింగరేణి మండల పరిధిలోనే 41 గ్రామ పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను వసూళ్లను వేగవంతంగా చేపట్టాలని ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోనే పలు పంచాయతీలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అప్పాయి గూడెం గ్రామపంచాయతీలో పంచాయతీకి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఇంటి పన్ను వసూళ్లలో వేగవంతం పెంచి జిల్లాలోనే నూటికి నూరు శాతం వసూళ్లలో మొదటి స్థానంలో సింగరేణి మండలం ఉండేలా కృషి చేయాలన్నారు. ఇంటి పన్ను వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామపంచాయతీలలో గల డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలను ఆయన పరిశీలించారు. అప్పాయిగూడెం గ్రామంలో నిర్మాణం జరుగుతున్న గ్రామపంచాయతీ కార్యాలయ పనులను ఆయన పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ తో ఫోన్లో సంప్రదించి తెలిపారు. క్యూరింగ్ చేయాలని, భవనిర్మాణ పనులు పటిష్టంగా చేపట్టాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఆయా పంచాయతీలకు సంబంధించిన కార్యదర్శులు, మల్టీపర్పస్ వర్కర్లు ఉన్నారు.

# మా భూమిని ఆక్రమించుకున్నారు

- మాజీ నక్సలైట్ పునరావాస బాధితుల ఆవేదన.



**కారేపల్లి, ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి :** జనజీవన స్రవంతిలో కలిసిపోయిన.. మాజీ నక్సలైట్ల మైన మాకు ప్రభుత్వం పునరావాసం కింద కేటాయించిన వ్యవసాయ భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకున్నారని, రికార్డుల్లో మా పేరు తప్పించి అక్రమ పద్ధతిలో పహానిలో ప్రవేశించారని మాజీ నక్సలైట్ పునరావాస బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కారేపల్లిలో ఆదివాసి హక్కుల పోరాట సమితి, తురుందెబ్బ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పునరావాస బాధితులు మాట్లాడుతూ.. 2003వ సంవత్సరంలో లొంగిపోయిన నక్సలైట్లకు గలిగ పాపమ్మ కు గేటు కారేపల్లి రెవెన్యూ పరిధిలోని కమలాపురం గ్రామంలో సర్వేనెంబర్ 147 లో ప్రభుత్వ భూమి 4-37 ఎకరాలను కేటాయించిందని, 2004వ సంవత్సరంలో.. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి లొంగిపోయిన నక్సలైట్లకు పునరావాసం కింద వ్యవసాయ భూమిని కేటాయిస్తూ.. అప్పటి మంత్రి రామ్ రెడ్డి వెంకటరెడ్డి చేతులు మీదుగా పట్టా సైతం ఇచ్చారన్నారు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన కొంతమంది గిరిజనేతరులు మా భూమిని ఆక్రమించుకున్నారని, వారి పై ఫిర్యాదు చేస్తే కేసులు సైతం నమోదయ్యాయని, అయినా.. వారి ఆక్రమణలు ఆగిపోలేదన్నారు. ఇటీవల అదే గ్రామానికి చెందిన ఓ గిరిజన రైతును మాపై ఉసిగొలిపి, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లను తప్పించి, అక్రమ పద్ధతిలో పహనీలో ఉన్నామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి పునరావాసం కింద కేటాయించిన వ్యవసాయ భూమిని రెవెన్యూ రికార్డులో చేర్చి, తమకు భూమి అప్పగించాలని వారు వేడుకుంటున్నారు. ఈ సమావేశంలో ఆదివాసీ నాయకులు అలెం కృష్ణ, కల్తీ రాంప్రసాద్, ఈసం భాస్కర్, గలిగ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**కారేపల్లి,ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను సింగరేణి మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిపారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో గల తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజా, రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందని,దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మహోన్నతుడుగా చరిత్ర సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,మాజీ జెడ్పిటిసిలు ఉన్నం వీరేందర్,వాంకుడోత్ జగన్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,మాజీ సొసైటీ వైస్ చైర్మన్,సర్పంచ్ ధరావత్ మంగీలాల్, నాయకులు బానోతు కుమార్,పిల్లి వెంకటేశ్వర్లు,డొంకన రవీందర్, తాత వెంకటేశ్వర్లు,భానోత్ రాందాస్,సోమందుల నాగరాజు,పప్పుల నిర్మల,జిమ్మిలాల్,పెద్దబోయిన సురేష్,వీర్య నాయక్, హచ్చు నాయక్, నాగేశ్వరరావు,తాత ఉపేందర్, శంకర్,ఖలీల్ ఉల్లాఖాన్, రాము నాయక్,మాలోతు ప్రసాద్,పేర్ని వెంకటేశ్వర్లు, ధరావత్ రాజు,చింతల కృష్ణ, చింతల సంపత్ కుమార్, భగవాన్ లాల్,పోతు రాములు,దుండి సైదులు,హారు నాయక్,మంగ్యా నాయక్, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన సామినేని సుజాత దంపతులకు సన్మానం



**మధిర ప్రజా జ్యోతి:** మున్సిపాలిటీ చైర్మన్గా ఎన్నికైన సామినేని సుజాత రామనా థం దంపతులను మధిర ప్రెస్ క్లబ్ మంగళవారం వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఆదర్శవంతమైన పరిపాలన అందించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో మధిర మున్సిపాలిటీని మోడ ల్ మున్సిపాలిటీగా రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేయాలని ఆ దిశగా అందరిని సమన్వయం చేస్తూ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలని సీనియర్ జర్నలిస్టులు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ వార్త స్టాఫ్ రిపోర్టర్ శ్రీ రామోజు యోగేష్, కాంగ్రెస్ నాయకులు మొండితోక సు ధాకర్, కోటేశ్వరరావు మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జీవి అరుణ్ మరి యు కార్యవర్గ సభ్యులు శ్రీధర్, అర్జున్, వాసు, బాణాల రామకృష్ణ చారి గుండ్ల నరసింహమూర్తి వంగూరు గోపి, ఐలూరి నర్సిరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెడకంటి రామకృష్ణ మాధురి దంపతుల వివాహోత్సవ వేడుకలు



**కల్లూరు పిబ్రవరి 17 : ప్రజా జ్యోతి:**ప్రముఖ న్యూ ప్రతాప్ ల్యాబ్ అధినేత పుర 18వ వార్డు కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ మాధురి దంపతుల వివాహోత్సవ వేడుకలను తన నివాస గృహంలో స్నేహితులు బంధు మిత్రులు సమక్షంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పెళ్లిరోజు స్నేహితుల మధ్య జరుపుకున్న రామకృష్ణమాధురి దంపతుల ప్రేమ, అంకిత భావం, మరియు స్నేహానికి ప్రతీకగా మరింత సంతోషకరంగా ఉండాలని పట్టు వస్త్రాలతో దంపతులను సత్కరించి, ఆశీర్వదించి, భారీ కేకును కట్ చేసి స్వీట్స్ మిఠాయిలు పంచుకున్నారు వివాహ జీవితం ప్రయాణం నిండు నూరేళ్లు సుఖమయం, సంతోషమయం శాంతిమయం కావాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పెడకంటి మాట్లాడుతూ నా వివాహోత్సవవేడుకలు ఘనంగా నిర్వహిం చిన నా స్నేహితులకు నా బంధుమిత్రులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటేపల్లి రజనీకాంత్ రాచమల్ల నాగేశ్వరరావు పోట్రు కిరణ్ కుమార్, ప్రతాప్ మీసేవ లక్ష్మారెడ్డి, కొటికలపూడి కళ్యాణ్ కిషోర్, టెక్నో ప్రింటింగ్ నాగిరెడ్డి, మోర్తాల పిచ్చిరెడ్డి, గుర్రపు శ్రీను, చారు గుండ్ల కిరణ్, సందీప్, పెడకంటి అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని కాపాడిన 108 సిబ్బంది



**సత్తుపల్లి ఫిబ్రవరి17(ప్రజా జ్యోతి)** :రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ గాయపడిన సంఘటనలో 108 సిబ్బంది తక్షణమే సేవలు అందించి ప్రాణాపాయం ఇబ్బంది లేకుండా కాపాడిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది.108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో గల చెరుకుపల్లి రోడ్డు లో ద్విచక్ర వాహనదారుడు తన అక్క, భార్యతో అన్నపురెడ్డిపల్లి వైపు వెళుతుండగా పాప అడ్డురావడంతో ద్విచక్ర వాహనం పడిపోయి,కూరం భద్రమ్మకు కాలు విరిగి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది గొల్లమండల కృష్ణ,పైలెట్ ఏకాంత సంఘటన స్థలానికి చేరుకొని రక్తస్రావం కాకుండా,కట్లు కడుతూ, సెలైన్ బాటిల్ పెడుతూ, ఆమె భయపడకుండా ఉండేందుకు ధైర్యాన్ని అందిస్తూ,ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడినారు. ఈ విధంగా సత్వర సేవలు అందించడం పట్ల ప్రోగ్రాం మేనేజర్ శేఖర్ నజరుద్దీన్ అభినందించారు.